అరూరి రమేశ్ గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం

గ్రామాలు, పట్టణాల్లో 100ఓటర్ల ఇన్‌చార్జీల ముమ్మర ప్రచారం

వర్ధన్నపేట, అక్టోబర్ 19 : ప్రతి 100ఓటర్లకు ఇన్‌చార్జీల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారాలు చేపడుతున్నారు. నవంబర్ 30న జరుగనున్న శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోరుతూ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధానంగా గ్రామాలు, పట్టణాల్లో వార్డుల వారీగా గతంలోనే 100ఓటర్లకు ఒక ముఖ్య కార్యకర్తకు ఇన్‌చార్జిగా బాధ్యతను ఇచ్చారు. దీంతో ఓటర్ జాబితా ఆధారంగా వార్డులో 100 ఓటర్ల ఇన్‌చార్జీతోపాటు డివిజన్ పార్టీ బాధ్యులు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్యనాయకులు ఓటర్ల ఇంటికి వెళ్లి ప్రచారం చేపడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. కాగా, పార్టీ ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, డివిజన్ బాధ్యులను ఎమ్మెల్యే రమేశ్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఎన్నికలకు మరో 40రోజుల సమయం మాత్రమే ఉండడంతో కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే వర్ధన్నపేట పట్టణంలో వార్డుల వారీగా ఓటరు లిస్టు ఆధారంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో సైతం ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

వర్ధన్నపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వార్డుల బాధ్యులు

'అరూరిని లక్ష మెజార్టీతో గెలిపించాలి'

కాశీబుగ్గ, అక్టోబర్ 19 : వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేశ్‌ను మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం 3వ డివిజన్ కొత్తపేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొచ్చు రాజు ఆధ్వర్యంలో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌తోపాటు వర్ధనపేట నియోజకవర్గ డివిజన్ల ఫోరం అధ్యక్షుడు నెరెళ్ల రాజు హాజరై మాట్లాడుతూ అభివృద్ధిని చూసి అరూరి రమేశ్‌ను అధిక మోజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మూడో సారి సీఎంను చేయాలని అన్నారు. మేకల నవీన్‌కుమార్, లంకా రాజగోపాల్‌రెడ్డి, కొండ కుమారస్వామి, నాగవరపు సుధాకర్, ఇసంపెల్లి సంజీవ, శ్రీనివాస్, బింగి మధుసూదన్, నేరెళ్ల భిక్షపతి, చింతాకుల తిరుపతిరెడ్డి, ఇందూరి రంజిత్, నరేందర్, సతీశ్, పిట్టల రాజు, బల్లాని ప్రతాపరెడ్డి, భద్రయ్య, రాజు, భద్రిలు పాల్గొన్నారు.

పెర్కవేడులో స్వప్న మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి దయాకర్‌రావు

మృతుల కుటుంబాలను ఆదుకుంటా

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 19 : మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించారు. పెర్కవేడు గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రం శిక్షకురాలు గొడుగు స్వప్న, వీరగంధం సుబ్బారావు, బొమ్మెర రాజయ్య, రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మాజీ సైనికోద్యోగి అయిత యాకయ్యల కుటుంబాలను పరామర్శించారు. గొడుగు స్వప్న మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటానని, ధైర్యం కోల్పోవద్దన్నారు. మంత్రి వెంట మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, బొమ్మెర వీరస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు గారె నర్సయ్య, చిన్నాల తారాశ్రీ రాజబాబు, బండి రాజబాబు, అయిత రాంచందర్, భాషబోయిన సుధాకర్, బొమ్మెర వీరన్న, ఆకుల సమ్మయ్య, ఆకారపు వెంకటాచారి, కుల్లా వెంకన్న, బండి కుమార్, నిమ్మల రాజు, మహ్మద్ అమ్జద్‌పాషా, సుతారి భద్రయ్యలున్నారు.

శివరామపురంలో నూతన జంటకు ఆశీర్వాదం..

మండలంలోని శివరామపురం (ఆర్‌అండ్‌ఆర్ కాలనీ)కి చెందిన చెడుపాక కృష్ణమూర్తి కుమార్తె చందన-జనార్దన్‌ల వివాహానికి మంత్రి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట గ్రామ ప్రజాప్రతినిధులు చెడుపాక కుమారస్వామి, భూక్యా జగన్‌నాయక్, కన్నెకంటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

అమ్మ వారిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి

పర్వతగిరి, అక్టోబర్ 19 : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయ ప్రాంగణంలోని దుర్గాదేవి అమ్మ వారిని గురువారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దర్శించుకున్నారు. దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజలలో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో మంత్రి వెంట సర్పంచ్ చింతపట్ల మాలతీసోమేశ్వర్ రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, ఉపసర్పంచ్ రంగు జనార్దన్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు వెంకన్నగౌడ్, జంగ వీరమల్లు, విష్ణు, కుమార్, భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

'కిట్స్'లో ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు

హసన్‌పర్తి, అక్టోబర్ 19 : ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ కళాశాల సెమినార్ హాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కే అశోక్‌కెడ్డి గురువారం తెలిపారు. కార్యక్రమానికి ఏసీపీ ఎం భోజరాజు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి బాధ్యత యుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. డీన్ వీ శంకర్, అసోసియోట్ డీన్ నరసింహారావు, సతీశ్‌చంద్ర, ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి, రవీందర్‌రెడ్డి, సుజాత, పీఆర్‌వో ప్రభాకరాచారి, వివిధ విభాగాధి పతులు పాల్గొన్నారు.

'గోవుల పెంపకం లాభదాయకం'

రాయపర్తి, అక్టోబర్ 19 : రైతు కుటుంబాలు వ్యవసాయ అనుబంధ రంగమైన పశు పోషణను అలవర్చుకుంటే లాభధాయకంగా ఉంటుందని గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ తెలిపారు. శివశక్తి గోశాల నేతృత్వంలో గురువారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని 10నిరుపేద రైతు కుటుంబాలకు రెండేసి లేగ దూడల చొప్పున 20లేగ దూడలను గ్రామ సర్పంచ్ లకావత్ సమ్మక్కాభాస్కర్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ గో మూత్రం, పేడ, విసర్జితాలను ఎరువుగా పంటల సాగులో వినియోగిస్తే పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రతి రైతు గోవులను తప్పని సరిగా పెంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గోశాలల ఫెడరేషన్ కార్యాలయ సూపరింటెండెంట్ దుర్గం రోజా, శివశక్తి గోశాల అధ్యక్షుడు లావుడ్యా మాంజ్యానాయక్, దేవానాయక్, రవి, వెంకన్న, యాకూబ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దామెర, అక్టోబర్ 19 : మండలంలోని ఓగులాపురం వద్ద గురువారం బైక్ ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన నూనె రాజయ్య, కనుకుంట్ల మల్లయ్య రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్నారు. గుడెప్పాడ్ నుంచి హనుమకొండ వైపునకు వెళుతున్న ద్విచక్రవాహనం ఢీకొట్టగా స్వల్పగాయాలయ్యాయి.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న యువత

కాశీబుగ్గ, అక్టోబర్ 19 : గ్రేటర్ వరంగల్ లోని 3వ డివిజన్ కొత్తపేటకు చెందిన పలువురు బీజేపీ నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ డివిజన్ల ఫోరం అధ్యక్షుడు నేరెళ్ల రాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు జన్ను అనిల్‌కుమార్, నేరెళ్ల రాజు వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వా రు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి ర మేశ్ ఆధ్వర్యంలో విలీన గ్రామాల అభివృద్ధిని చూసి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బొచ్చు రాజు, నేరెళ్ల భిక్షపతి, మేకల నవీనకుమార్, మారేడుకొండ ఆదిత్యసాయి, నూతి భాస్కర్, లంకా రాజగోపాల్‌రెడ్డి, కొండ కుమారస్వామి, నాగవరపు సుధాకర్, బింగి మధుసూదన్, ఇసంపెల్లి శ్రీనివాస్, సంజీవ, చింతాకుల తిరుపతిరెడ్డి, ఇందూరి రంజిత్, నరేందర్, సతీశ్, పిట్టల రాజు, బల్లాని ప్రతాప్ రెడ్డి, భద్రయ్య, రాజు, భద్రిలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అరూరి పరామర్శ


విజయలక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరూరి

హసన్‌పర్తి, అక్టోబర్ 19 : గ్రేటర్ 55 డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు నమిడ్ల రవీందర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే 66డివిజన్‌కు చెందిన దండుగుడుం రాజ్‌కుమార్ భార్య విజయలక్ష్మి దశదినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోడెల సాంబయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని పరిమర్శించారు. అనంతరం అట్ల కరుణాకర్, సాయిని బిట్టు, వేల్పుల పెద్ద రవి వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

లలితాదేవిగా అమ్మవారు

వర్ధన్నపేట/మడికొండ/ఐనవోలు/శాయంపేట, అక్టోబర్ 19 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కట్రియాల, వర్ధన్నపేట పట్టణంలో యువకులు, సేవాసమితీల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు గురువారం లలితాదేవి అవతారంలో పండితులు అలంకరణ చేశారు. కడిపికొండలోని శ్రీచంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారిని పూజారి జగర్లపూడి శ్రీనివాసశర్మ అన్ని రకాల కూరగాయలతో శాకంబరీగా అలంకరించారు. మడికొండ ఇన్‌స్పెక్టర్ వేణు హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిన్నా రాజవీరసేనారెడ్డి, మానస దంపతులు, విగ్రహ దాత కూనారపు రాజేందర్, సంధ్య దంపతులు, పూల దాత సోమ శ్రీనివాస్, శ్రీలత దంపతులు, కమిటీ సభ్యులు హర్షవర్ధన్ పాల్గొన్నారు. మడికొండలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో ఫైవ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రుల సందర్భంగా గురువారం అన్నదానం చేపట్టారు. సభ్యులు నిగ్గల సతీశ్‌కుమార్, పత్తిపాక ఉపేంద్ర చారి పాల్గొన్నారు. ఐనవోలు మల్లికార్జునస్వామి దేవాయలంలోని ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంభికాదేవి గురువారం భ్రమరాంబికాదేవి 'స్కందమాత' అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, వేద పండితులు గట్టు పురుషోత్తమశర్మ, విక్రాంత్ వినాయక్ జ్యోషి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యఅర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, అర్చకులు భానుప్రసాద్‌శర్మ, దేవేందర్ పాల్గొన్నారు. శాయంపేట మండలంలోని శ్రీరాజరాజేశ్వర దేవస్థానంలో, శ్రీవెంకటేశ్వర శివమార్కండేయస్వామి ఆలయంలో అమ్మవారు గురువారం లలిత త్రిపుర సుందరీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. అర్చకులు అనుదీప్‌శర్మ కుంకుమార్చన, అభిషేకం, చండీహోమం నిర్వహించారు. శాయంపేట ఎస్సై దామెరుప్పుల దేవేందర్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఎన్నికల ప్రచార సామగ్రి పట్టివేత

రాయపర్తి, అక్టోబర్ 19 : మండలంలోని కేశవాపురంలో ఎన్నికల ప్రచార సామగ్రిని పట్టుకున్నట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం తెలిపింది. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్, సీఐ పీ రమేశ్‌కుమార్, ఎస్సైలు శరత్, లవణ్‌కుమార్, స్థానిక ఎస్సై దేశిని విజయ్‌కుమార్‌లు గురువారం విలేకరులతో మాట్లాడారు. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు మండలంలోని కేశవాపురం మాజీ సర్పంచ్ మొలుగూరి పున్నమయ్య ఇంట్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో వినియోగించే 50డప్పులు, 64కోలాట కర్రలు, 39టీషర్టులు, 03టిఫిన్ బ్యాగులు లభ్యమైనట్లు చెప్పారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ఎన్నికల సామగ్రిని అక్రమంగా నిల్వ చేసుకున్న మొలుగూరి పున్నమయ్యపై చర్యలకు నివేదిస్తూ ప్రచార సామగ్రిని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందానికి అప్పగించినట్లు వారు వివరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 11మందికి జరిమానా

సుబేదారి,అక్టోబర్19 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 11మందికి రూ.14వేలు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జీ సీతారెడ్డి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన తొమ్మిది మందికి రూ.9500 జరిమానా విధించినట్లు ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు.

జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రాష్ట్రస్థాయికి పలువురి ఎంపిక

పర్వతగిరి, అక్టోబర్ 19 : పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్చరీ క్రీడా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. క్రీడలను పర్వతగిరి ఎస్సై వీరభద్రరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిభ కనబరిచి క్రీడా పోటీల్లో ఉన్నతంగా రాణించాలన్నారు. వివిధ మండలాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు సుమారు 60మందికి పైగా ఈ పోటీలలో పాల్గొన్నారు. కాగా ఈ పోటీల్లో ఆర్డీఎఫ్ విద్యార్థులు రికర్వ్ విభాగంలో 10మంది, ఇండియన్ రౌండ్ విభాగంలో 11మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఆర్చరీ కోచ్ చందూలాల్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్